క్లుప్తంగా...

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

బోడుప్పల్: గృహలక్ష్మి పథకం కోసం నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి వెల్లడించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం వరకు పౌరసేవ కేంద్రంలో కౌంటర్ దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం 22 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆర్‌సీసీ రూఫ్‌తో ఇల్లు కలిగి ఉన్నా, దరఖాస్తుదారులు లేదా వారి కుటుంబ సభ్యులు ఎవరైనా జీవో నంబర్–59 రెవెన్యూ (అసైన్‌మెంట్–1) కింద ప్రయోజనం పొందితే వారికి గృహలక్ష్మి పథకం వర్తించదని వెల్లడించారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి



కేక్ తినిపిస్తున్న ఉపాధ్యాయులు

బోడుప్పల్: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విద్యార్థుల అభ్యున్నతికి విద్యాబోధన చేస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ సూచించారు. బుధవారం ఆయన డైమండ్స్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తిచేసి స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. దశలవారీగా డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణం చేసే దిశగా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ చారితో పాటు బీఆర్‌ఎస్ నేతలు శేఖర్‌గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్‌గోరి తదితరులు పాల్గొన్నారు.

ఆప్ జిల్లా కన్వీనర్‌గా బొట్ల సాయిలు



కాప్రా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఆప్ కన్వీనర్‌గా బొట్ల సాయిలు నియమితులయ్యారు. ఈ మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాములుగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని, ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం, భూసేకరణ కోసం భక్తులు సహకారం అందించాలని కోరారు.

ఆలయంలో చోరీ

కుషాయిగూడ: గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో చోరీకి పాల్పడ్డ ఘటన బుధవారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. చర్లపల్లి చౌరస్తాలోని దుర్గమాత ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి తాళాలను ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారు. హుండీని పగులగొట్టి డబ్బులను ఎత్తుకెళ్లారు. పోలీసులు బుధవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ప్రత్యేక బలగాలు దుండగుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

అల్వాల్: లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి న్యాయస్థానం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అల్వాల్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కానాజీగూడ ఇంద్రనగర్‌లో నివాసముండే డి.మహేష్ ప్రకాష్(36) మూడేళ్ల క్రితం తన ఇంటి సమీపంలో ఉండే ఇద్దరు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించారు. విచారణ చేపట్టిన మేడ్చల్ జిల్లా న్యాయస్థానం బుధవారం నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది.

సమస్యల సుడిగుండంలో సర్కారు స్కూళ్లు



ఉప్పల్ ఎంఈవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు



ఎస్ఎండీసీ కాలనీలో పాదయాత్ర

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలో సర్కారు బడులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. సర్కారు బడులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్న సమాచారంతో ఆయన స్వయంగా వెళ్లి స్కూళ్లను పరిశీలించి ఉప్పల్ ఎంఈవో కార్యాలయం ముట్టడి నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూ గొప్పలు చెప్పే ప్రభుత్వం సర్కారు స్కూళ్లను పట్టించుకోవడం లేదన్నారు. సరైన వసతులు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ లేక అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. నాయకులు సుధాకర్ శెట్టి, మహ్మద్ రఫిక్, మేడల మల్లికార్జున్‌గౌడ్, వినోద్ ముదిరాజ్, షేక్ మాదర్ వలి, వంజరి సంతోష్, పలకల నర్సింహారెడ్డి, గణేష్ నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఉప్పల్‌లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అఖిల భారత మహిళా కాంగ్రెస్ నాయకురాలు దీపా అనిల్ అన్నారు. కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. బుధవారం ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజానోలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజలక్ష్మి, అమరేశ్వరి ఉప్పల్ నియోజకవర్గం మహిళా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామంతాపూర్: రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పాటు ఉప్పల్ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని అఖిల భారత మహిళా కాంగ్రెస్ నాయకురాలు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి దీపా అనిల్ అన్నారు. బుధవారం రామంతాపూర్ వార్డు కార్యాలయం వద్ద నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. మహిళా కాంగ్రెస్ నేతలు లక్ష్మి, జ్యోతి రాజ్యలక్ష్మి, అమరేశ్వరి, సుశీల, ఉమా, సంధ్యారాణి, మాధవి, బాలమణి, వసంత, విజయ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

రామంతాపూర్: అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం రామంతాపూర్ ప్రధాన రహదారిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ జెండావిష్కరించి ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, నాయకులు అరుణ్, కోటేష్, ప్రదీప్, అమర్, శివ, సునీల్, ప్రశాంత్, సత్యం, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు స్పందన

మల్కాజిగిరి: కాలనీ నేస్తం–కాంగ్రెస్ హస్తం పేరుతో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన వస్తోందని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ తిరుమల్‌నగర్, సప్తగిరికాలనీ, ఎస్ఎండీసీ కాలనీల్లో పాదయాత్ర జరిగింది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్‌సింగ్, బి.కె.శ్రీనివాస్, బుచ్చిబాబు, సూర్య ప్రకాష్, గుత్తి రాంచందర్, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దీనదయాల్‌నగర్‌లో కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని దీనదయాల్‌నగర్ కమ్యూనిటీ హాలులో దీనదయాల్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ మహిళ సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలు స్వయంశక్తితో ఎదగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బద్దం పరుశురాం, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎస్‌వీ.సతీష్‌కుమార్, సూరి, ఫరీద్, నాగరాజు, సత్యలక్ష్మీ, కాలనీవాసులు జగన్మోహన్‌రావు, శ్రావణ్‌కుమార్, కిరణ్‌కుమార్, ఉపేందర్, సత్యవతి, మాధవిలత, సంగీత, సునీత తదితరులు పాల్గొన్నారు.

ముంపు సమస్యను పరిష్కరించాం



యూజీడీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: బండ చెరువు క్రింది ప్రాంతంలోని కాలనీ ప్రజలకు ముంపు సమస్యను దాదాపు పరిష్కరించామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ ఇక్రిసాట్ కాలనీలో రూ.15 లక్షలతో చేపట్టిన యూజీడీ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి కూడా కాలనీలు జలమయం అయ్యేవన్నారు. కాలనీ ప్రజల సహకారంతో బాక్స్‌డ్రైన్ల నిర్మాణం చేపట్టిన తర్వాత సమస్య దాదాపుగా పరిష్కారమైందన్నారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, జీఎం సునీల్‌కుమార్, సత్యమూర్తి, జీఎస్వీ సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్ పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తకుండా చూడాలి



ఎలక్ట్రికల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్‌లో ఎలక్ట్రికల్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్‌కు మంజూరైన కరెంటు పోల్స్ వివరాలు, వీధి దీపాల వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటికే పలు కాలనీల్లో కరెంటు పోల్స్, వీధి దీపాల సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించి సత్వరమే వాటికి పరిష్కారం చూపాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ ప్రత్యూష, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి సహకరిస్తా

నూతనంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతీనగర్, నెహ్రూనగర్ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు బుధవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు.

అర్హులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

మేడిపల్లి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడిపల్లి తహసీల్దార్ హసీన తెలిపారు. ఓటర్ నమోదు, సవరణ, మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం ఓటరు నమోదు కేంద్రం, పోలింగ్ కేంద్రాలను మేడిపల్లి తహసీల్దార్ ఎస్ఎం. హసీన పరిశీలించారు.



మేడిపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

బ్యాడ్మింటన్‌లో ఎంకే అకాడమీ విద్యార్థుల సత్తా



మల్లాపూర్: బల్గేరియాలో ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో మల్కా కోమరయ్య(ఎంకె అకాడమీ) విద్యార్థులు సత్తాచాటారు. జూనియర్ ఆల్ ఇంగ్లాండ్ రన్నర్‌గా బల్గేరియా చాలెంజ్‌లో విన్నర్‌గా రక్ష (గోల్డ్ మెడల్), అభిషేక్(సిల్వర్), సతీప్రజ్ఞులు(బ్రౌంజ్ మెడల్) సాధించారు. వీరిని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య, సీఓఓ యశ్వసిలు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో ఒలంపిక్స్ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ హర్ష తదితరులున్నారు.

త్రివేణి పాఠశాలలో ఆదివాసీ దినోత్సవం

అల్వాల్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్వాల్ త్రివేణి టాలెంట్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచ నలుమూలలా పట్టణాలు అభివృద్ధి చెందుతున్నా చాలాచోట్ల అటవీ ప్రాంతాల్లో నివసించే వారు తమ సంప్రదాయాలను గౌరవిస్తూ జీవితం సాగిస్తున్నారని భావితరాలకు కొనసాగించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని పాఠశాల నిర్వాహకులు వెంకట్రావ్ అన్నారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఆదివాసి ప్రాంత వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



రైల్వే శాఖ కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: రైల్వే శాఖ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఢిల్లీలోని ఆయన పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం బీజేపీ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చాలా వేగంగా కొనసాగుతున్నాయని, రాబోయే రెండు నెలల్లో పూర్తవుతాయని, రాష్ట్రంలోనే అతి పెద్దదిగా రైల్వే టెర్మినల్‌గా రూపుదిద్దుకుంటున్న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారని రైల్వే మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రభాకర్ తెలిపారు. సికింద్రాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఏపీలోని పుట్టపర్తి రైల్వే స్టేషన్‌లో ఆపాలని పలువురు సత్యసాయిబాబా భక్తులు కోరుతున్న విషయాన్ని రైల్వే మంత్రికి విన్నవించారు. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

హరితహారాన్ని విజయవంతం చేద్దాం



మొక్కలను పంపిణీ చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: హరితహారాన్ని విజయవంతం చేద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. చెంగిచర్ల–1వ డివిజన్‌లో హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు ఇస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో బోడుప్పల్ హరిత వనంగా మారనున్నట్లు వెల్లడించారు. అనంతరం వాటర్ బోర్డు వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు, సవరణ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇఅన్ని విషయాలను ఓపికతో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు అంకితభావంతో పనిచేస్తున్న కాంగ్రెస్



అల్వాల్: స్వాతంత్ర్యం కోసం పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అల్వాల్ రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతకు కాంగ్రెస్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, పవన్, సూర్యప్రకాష్‌రెడ్డి, రాజలింగం, సంజీవ్‌కుమార్, శివకుమార్, వీనస్‌మేరీ, పద్మ, సుభాషిని, నిర్మల, సమ్మిబేగం, లక్ష్మీ, అమీన్‌బేగం పాల్గొన్నారు.

నివాళి



అల్వాల్: బీఆర్ఎస్ మచ్చబొల్లారం డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్‌రెడ్డి మాతృమూర్తి సువర్ణరెడ్డి దశదినకర్మ కార్యక్రమం బుధవారం మచ్చబొల్లారంలో ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హాజరై సువర్ణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అందరి భాగస్వామ్యంతోనే నేరాలు అదుపు



కుషాయిగూడ: మాకెందుకులే అనే భావనను వదిలి మీ దృష్టికి వచ్చిన ఘటనలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చి నేరాలు అదుపునకు సహకరించాలని కుషాయిగూడ డీఐ సాయిప్రకాశ్‌గౌడ్ సూచించారు. బుధవారం సాక్షిలో ప్రచురితమైన సోనీయాగాంధీనగర్‌లో దొంగల హల్‌చల్ అనే కథనానికి స్పందించిన పోలీసులు కాలనీవాసులతో కలిసి కమ్యూనిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేరాల తీరుపై వారికి అవగాహన కల్పించారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ షఫీ, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం





కుషాయిగూడ: రేషన్ డీలర్లకు కమిషన్ పెంచుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి రేషన్ డీలర్లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, డీలర్లు మల్లేష్‌గౌడ్, రాంచందర్, కొండల్‌రెడ్డి, ప్రభాకర్ గుప్తా, భాస్కర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, రామకృష్ణ, అశోక్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నవీన్‌గౌడ్, కుమార్, దండెం నరేందర్ పాల్గొన్నారు.


మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద..

మల్లాపూర్: రేషన్ డీలర్ల కమీషన్ పెంపు సందర్భంగా రేషన్ డీలర్లు బుధవారం మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రేషన్ డీలర్లు ఎస్వీ శ్రీనివాస్, సీహెచ్ మల్లేష్, భాస్కర్, రాంచందర్, శ్రీను, రామకృష్ణ, హర్షద్, ఇస్మాయిల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఉప్పల్: పేకాట ఆడుతున్న ఓ ఇంటిపై ఎస్‌వోటీ పోలీసులు దాడిచేసి అరెస్టు చేసిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరుగురు మేస్త్రీలను ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపు రూ.22,350 నగదు, 6 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



భాస్కర్ (ఫైల్)

అల్వాల్: ఆర్థిక సమస్యలు భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ఉపేందర్ వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌లో నివాసముండే డాకూరి భాస్కర్(39) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. నూతనంగా ఇల్లు కట్టుకోవడం కోసం అప్పులు చేయడంతో వాటిని తీర్చడంలో ఇబ్బందులు ఏర్పాడ్డాయి. దీంతో బుధవారం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోండి

అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: ఓటరు జాబితా సవరణ, నమోదు కోసం అందరూ చొవర తీసుకోవాలని అల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఓటరు నమోదు, సవరణలు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే బూత్‌స్థాయి అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. సమావేశం అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపకమిషనర్‌ను కార్పొరేటర్లు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు అనిల్‌కిషోర్, శ్రీశైలంయాదవ్, మల్లికార్జున్, నాగేశ్వర్‌రావు, బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

